MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం


మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 358 | శనివారం 6 డిసెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడింది



- బీజేపీకి ఆర్‌ఎస్‌ఎస్ ఎలాంటి పదవులు ఆలోచించకుండా నిస్వార్థంగా పనిచేస్తోందని
- ప్రతీ ఒక్కరి పనితీరుపైనా నాలుగైదు మార్గాల్లో ఖచ్చితమైన సర్వే నివేదికలు తెప్పించుకుంటున్నా
- అదే తరహాలో మన ఐడియాలజీ ప్రకారం పార్టీ కేడర్‌ను సిద్ధం చేసుకోవాలని మార్గనిర్దేశం
- స్కూల్ ఇన్నోవేటివ్ పార్టనర్‌షిప్ సమ్మిట్ పేరుతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడదాం

**అమరావతి**

పలు కీలక సమీక్షలు, వన్ టు వన్ భేటీల ద్వారా దాదాపు అందరి ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమం త్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయు డు ప్రశంసించారు. మరో 37మంది ఎమ్మెల్యేల పనితీరు మరింత మెరుగుపడాల్సి ఉందని సూచించారు. శనివారం అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న నేతలతో చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో పలు కీలక అంశాలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రతీ ఒక్కరి పనితీరుపైనా నాలుగైదు మార్గాల్లో ఖచ్చితమైన సర్వే నివేదికలు తెప్పించుకుంటున్నానని పేర్కొన్నారు. బీజేపీకి ఆర్‌ఎస్‌ఎస్ ఎలాంటి పదవులు ఆలోచించకుండా నిస్వార్థంగా పనిచేస్తోందని ప్రస్తావించారు. అదే తరహాలో మన ఐడియాలజీ ప్రకారం పార్టీ కేడర్‌ను సిద్ధం చేసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. స్కూల్ ఇన్నోవేటివ్ పార్టనర్‌షిప్ సమ్మిట్ పేరుతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడదామని సూచించారు సీఎం చంద్రబాబు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు -

మిగతా3లో


## ఇండియా కూటమి వెంటిలేటర్‌పై ఉంది

- నితీశ్ కుమార్‌ను మళ్లీ ఎన్డీయే వైపు తామే నెట్టేసినట్లు అనిపిస్తోందన్న ఒమర్ అబ్దుల్లా
- ఎన్నికల్లో బీజేపీ పోరాడే తీరుపై ప్రశంసలు
- ఈవీఎంల విషయంలో అనుమానాలు లేవని వెల్లడి



## డిసెంబర్ 10 నుంచి... భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు

- ఢిల్లీలో జరగబోయే చర్చల్లో అమెరికా డిప్యూటీ ట్రేడ్ రిప్రజెంటేటివ్
- 50 శాతం సుంకాలు విధించిన తర్వాత చర్చలు జరగడం ఇది రెండోసారి
- ఈ నెలాఖరు నాటికి వాణిజ్య చర్చలు పూర్తి కావాలని ఇరుదేశాల నిర్ణయం



## రూఫ్ టాప్ సోలార్ పనులు వేగవంతం



- భూసేకరణను త్వరగా పూర్తి చేయండి
- బీసీల కోసం 21 లక్షల రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**అనంతపురం**

ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులకు రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. అనంతపురంలోని కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ పథకం మరియు అన్ని ఎన్‌ఆర్ఈడిసిఏపి ప్రాజెక్టులు, వివిధ పథకాలపై ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, - మిగతా3లో



## పాట్నాలో శ్రీవారి ఆలయం... గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన బీహార్ సర్కారు

- టీటీడీ ఆలయ నిర్మాణానికి బీహార్ ఆమోదం
- 10 ఎకరాల భూమిని 99 ఏళ్ల లీజుకు కేటాయింపు
- టోకెన్ లీజు రెంటుగా కేవలం ఒక్క రూపాయి
- త్వరలో ఎంవోయూ, నిర్మాణ పనులపై చర్చలు
- కృతజ్ఞతలు తెలిపిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

**అమరావతి**

బీహార్ రాజధాని పాట్నాలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఆలయ నిర్మాణం కోసం భూమిని కేటాయించేందుకు బీహార్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు పాట్నాలోని మోకామా ఖాస్ ప్రాంతంలో 10.11 ఎకరాల భూమిని కేటాయించినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. కేవలం ఒక్క - మిగతా3లో

## గిరిజన ఉత్పత్తుల మార్కెటింగ్ పెంచాలి



- వారి జీవనోపాధి మార్గాలు పెంచాలి
- ఉపాధి హామీ పథకం ఉద్యాన పంటలకు అనుసంధానం ద్వారా మంచి ఫలితాలు
- అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**అమరావతి**

అడవిని నమ్ముకొని బతికే గిరిజనుల జీవన ప్రమాణాలు పెరిగేలా యంత్రాంగం పనిచేయాలనీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. వారి ఆదాయ మార్గాలు పెంచాలి. దానికి తగినట్లుగా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. అటవీ ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, ఎకో టూరిజం, పర్యాటకం పెంపు వంటి కీలకమైన అంశాలను ప్రాతిపదికగా తీసుకొని గిరిజన యువతలో నిరుద్యోగ సమస్య లేకుండా చేయాలన్నారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దర్ లతో ఉప ముఖ్యమంత్రి మంగళగిరి క్యాంపు - మిగతా3లో

# గిరిజన ఉత్పత్తుల మార్కెటింగ్ పెంచాలి

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయం నుంచి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ గా పనిచేసి, ప్రస్తుతం చిత్తూరు కలెక్టర్ గా సేవలందిస్తున్న సుమిత్ కుమార్, గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీగా పనిచేసి ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీగా పని చేస్తున్న సతీష్ కుమార్ లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా అటవీ ప్రాంతంలో గంజాయి నిర్మూలన అంశంపైనా చర్చించారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ప్రపంచం వేగంగా ముందుకు వెళుతోంది. దేశంలోనూ గణనీయమైన మార్పులు వస్తున్నాయి. దీన్ని అందిపుచ్చుకోవాలి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని వారి శక్తిని, శ్రమను ఉపయోగించుకొని వారి జీవన ప్రమాణాలను పెంచాలి. అటవీ ఉత్పత్తులు, ఆర్గానిక్ ప్రొడక్ట్స్ కి ఎంతో డిమాండ్ ఉంది. కాఫీ తోటలతోపాటు అడవిలో విరివిగా దొరికే ఉత్పత్తులను సాగు చేసేలా ప్రోత్సహించాలి. మార్కెట్ డిమాండు అనుసారం అటవీ ఉత్పత్తులను విరివిగా పెంచేలా చూడాలి. నిత్యం గిరిజనులతో మమేకం కావడం, వారి ఆలోచనలను వినడం, వారికి సహాయం చేయడం మర్చిపో వద్దు. వారిలో నూతన ఉత్తేజం నింపేలా కొత్త కార్యక్రమాలతో ఎప్పటికప్పుడు ముందుకు సాగాలి. గిరిజనుల ఆదాయం పెరగాలి. వారికి అన్ని సదుపాయాలు, సౌకర్యాలు అందాలి. విభిన్న మార్గాల్లో ఎలా ఆదాయం పొందాలో యువతలో స్ఫూర్తి నింపి, వారిని ఎంటర్ ప్రెన్యూర్స్ గా తీర్చిదిద్దాలి. వారిలో ఆత్మవిశ్వాసం పెంచేలా చేయాలి. ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను వారికి అందుబాటులోకి తీసుకురావాలి.

**ఉద్యాన పంటలకు ఉపాధి పనులకు అనుసంధానం**

ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యాన పంటలకు అనువుగా ఉంటుంది. దీన్ని ఉపాధి హామీతో అనుసంధానం చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి. దీనిపై మరింత గా దృష్టి సారించి, వివిధ రకాల పనులకు ఉపాధి హామీ అనుసంధానం అయ్యేలా అధికారులు పరిశీలన చేయాలి. ఏజెన్సీలో ఉద్యాన పంటల విస్తీర్ణం పెంపుదలతో పాటు దానికి తగిన అనుసంధాన పనులు ఉపాధి పనుల్లో భాగంగా చేసుకునేందుకు వీలు కలుగుతుంది. ఇది గిరిజనులకు ఉపాధి కల్పనతో పాటు గిరిజన ప్రాంతాల్లో అటవీ ఉత్పత్తుల పెంపుదలకు ఎంతో తోడ్పాటునిస్తుంది. కాఫీ పంటలతో పాటు ఏజెన్సీలో అనువుగా ఉండే పంటలను పండించేలా కృషి చేయాలి.

**ప్రకృతిని రక్షిస్తూ పర్యాటకం పెంపుదల చేయాలి**

ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యాటకం పెంపుదల ప్రధానం. ప్రతి ఒక్కరిరీ నేడు పర్యాటకం మీద ఆసక్తి పెరుగుతోంది. ఎకో టూరిజం అనేది ప్రపంచంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రంగం. దీన్ని అందింపుచ్చుకోవాలి. సహజమైన ప్రకృతి సంపదకు ఏ మాత్రం నష్టం వాటిల్లకుండా ఎకో టూరిజం పెంపుదలపైన గిరిజనులకు తగిన అవగాహన కల్పించాలి. యువతకు టూరిజం వల్ల వచ్చే లాభాలు, పర్యాటకులకు వసతి కల్పించడం ద్వారా అందే ఆదాయం మీద చైతన్యం కల్పిస్తే మంచి ఫలితాలు వస్తాయి. అతి తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం సంపాదించే మార్గాలను వారికి చెప్పాల్సిన అవసరం ఉంది. సినిమాలు, సీరియళ్లతో పాటు ఓటీటీ కంటెంట్ లను ఏజెన్సీ ప్రాంతాల్లో షూట్ చేసుకునేలా ప్రోత్సహించాలి. దీని వల్ల గిరిజనులకు ఆదాయం పెరగడంతో పాటు యువతకు ఉపాధి లభిస్తుంది. గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి, వారి జీవన ప్రమాణాల పెంపునకు తీసుకుంటున్న చర్యలపై ఎప్పటికప్పుడు చర్చిద్దాం. నిరంతర అనుశీలన చేసి, నెలవారీ రిపోర్టులతో ముందుకు సాగుదాం. సమన్వయంతో యంత్రాంగం ముందుకు సాగితే కచ్చితంగా గిరిజనుల బతుకు చిత్రాలు మారుతాయి. దీనికి అనుగుణంగా పకడ్బందీ ప్రణాళికను సిద్ధం కావాలి. దీనికి ఎల్లపుడూ ప్రభుత్వ సహకారం ఉంటుంది" అని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అధికారులు వారి ఆలోచనలను, ప్రణాళికలను ఉప ముఖ్యమంత్రి వద్ద చర్చించారు.

# ఆక్వారంగంకు దెబ్బమీద దెబ్బ



**అమలాపురం :** ఆక్వారంగంకు దెబ్బమీద దెబ్బ తగులుతోంది. డాలర్ల పంటగా పేరు గడించిన ఆక్వా పరిశ్రమ వరుస ఇబ్బందులతో సతమతమవుతోంది. దేశంలో రాష్ట్రానికి అత్యధిక విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చిపెడుతోన్న ఆక్వా పరిశ్రమ మొత్తం మీద నష్టాల ఊబిలోకి వెళ్తోంది. మొన్నటి వరకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బాదిన టారీఫ్ బాదుడుకు కుదేలైన ఏపీలోని ఆక్వా రంగం. ఎక్స్ ఫోర్టర్ల సిండికేట్‌కు మరింత నష్టపోయి లబోదిబో మంటోంది. ఇప్పుడు అనుకూలించని వాతావరణం మరో రకంగా దెబ్బతీసింది. నాణ్యత లేని సీడ్‌ను అంటగట్టిన హేచరీల నిర్వాకానికి ఆక్వా రైతులు మరింత నష్టాల ఊబిలోకి వెళ్లిపోయే పరిస్థితి దాపురించింది. నాణ్యత లేని సీడ్ కారణంగా రోజులు గడుస్తున్నా రొయ్యల ఎదుగుదల్లో ఎటువంటి మార్పు లేకపోగా పెట్టుబడి మాత్రం నీళ్లలో పోసినట్టుంది. నాసీరకం సీడ్‌ను చెరువుల్లో వేయడం ద్వారా పెట్టిన పెట్టుబడితోపాటు పంటకాల వ్యవధి నష్టపోతుండగా ఈ వైరస్ మూలాలు తొలగించుకునేందుకు డిస్ ఇన్ఫెక్షన్ ఖర్చుకు మరో రూ.30వేలు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు..

అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ఆక్వా రైతులకు ఇప్పుడు పిడుగులాంటి నిజం తెలిసి లబోదిబో మంటున్నారు. ఎన్నో ఆశలతో చెరువుల్లో సీడ్ వేసిన రైతులకు 40 రోజుల నుంచి 60 రోజుల కాల వ్యవధి దాటుతున్నా 200 కౌంట్‌ను దాటి రావడం లేదు. చెరువుల్లో రోజూ వారీ మేత చల్లడం, ఏరియేటర్ల నిర్వహణ, ఇతర మందులు వేయడం అన్నీ సజావుగా జరుగుతున్నా ఎదగని రొయ్యలను చూసిన రైతులు కంగారుపడుతున్నారు. ఏమయ్యిందా అన్న అనుమానంతో సర్టిఫైడ్ ల్యాబ్‌లో టెస్టులు చేయించారు. దీంతో అసలు రంగు బయట పడింది. పరీక్షకు పంపిన రొయ్యల్లో ఈహెచ్‌పీ తెగులు ఉన్నట్లు వెల్లడైంది. అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చెయ్యేరులో చాలా మంది రైతులు బాపట్లకు చెందిన హేచరీ నుంచి సీడ్‌ను కొనుగోలు చేశారు. చెయ్యేరుకు చెందిన నాగు అనే రైతు ఈ హేచరీ నుంచి ఈ ఏడాది అక్టోబర్ 8, 9 తేదీల్లో 57.81లక్షల సీడ్‌ను కొనుగోలు చేశాడు. చెరువుల్లో వేసిన రొయ్యపిల్ల ఎటువంటి ఎదుగుదల కనిపించకపోయేసరికి అనుమానంతో నవంబర్ 6న శ్రీ కోనసీమ పీసీఆర్ ఆక్వా ల్యాబ్‌లో టెస్టులు చేయించారు. రిజల్ట్‌లో ఈహెచ్‌పీ పాజిటీవ్ రాగా హేచరీ సీడ్ నాణ్యత లేనిదని తేలిందని రైతులు వాపోయారు. వారు సరఫరా చేసిన సీడ్‌లో నాణ్యత లేదని, ఈహెచ్‌పీ పాజిటీవ్ ఉన్న సీడ్ అని తెలిసినా కూడా సదరు హేచరీ ఉద్దేశ్యపూర్వకంగానే రైతులను మోసం చేసిందని రైతులు ఆరోపిస్తున్నారు. ఖచ్చితంగా తెగులు సోకిన సీడ్‌ను సదరు హేచరీ అంటగట్టడం వల్లనే తామంతా తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. నాణ్యత లేని సీడ్‌ను రైతులకు అంటగట్టి చేతులు దులుపుకున్నబాపట్ల హేచరీపై నవంబర్ 22న కోనసీమ జిల్లా ఫిషరీష్ జేడీకు చెయ్యేరు రైతులు ఫిర్యాదు చేశారు. నాణ్యత కలిగిన సీడ్ అనిచెప్పి వ్యాధి ఉన్నది అంటగట్టిందని, నమ్మిన రైతులను మోసం చేయడమే కాకుండా రైతుల నష్టాలకు కారణం అయ్యిందని దీనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. అంతే కాకుండా నష్టపోయిన రైతులకు పూర్తి పెట్టుబడి పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఎటువంటి చర్యలు తీసుకోకపో వడంతో స్టేట్ ఫిషరీస్ కో ఛైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డికి చెయ్యేరు దాసులమ్మ ఆక్వారైతు ఆసోసియేషన్ ఫిర్యాదు చేసింది.. ఈహెచ్‌పీ వ్యాధి సీడ్‌తో నష్టపోయామని చెయ్యేరు దాసులమ్మ ఆక్వారైతు అసోసియేషన్ రైతుల ఫిర్యాదుతో బుధవారం ఎన్ఎస్‌పీఏఏడీ, సిఫ్ట్ బృందాలు తనిఖీలు చేశాయి. చెయ్యేరు ప్రాంతంలో సుమారు 300 ఎకరాల విస్తీర్ణంలో ఈహెచ్‌పీ వ్యాధి ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించింది. చెయ్యేరులోని 8 అనుమానిత చెరువుల్లోనుంచి శాంపిల్స్‌ను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. దాదాపు అన్ని చెరువులు 40 నుంచి 60 రోజుల కల్చర్ దశలో ఉండగా 90 నుంచి 100 కౌంట్ ఉండాల్సి ఉండగా ఎదుగుదల లేక 180 నుంచి 200 కౌంట్ కనిపించింది. మొత్తం మీద నాణ్యత లేని సీడ్ వల్లనే రైతులు ఈ నష్టాలను చవిచూడాల్సి వచ్చిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఆక్వాకల్చర్‌లో (ముఖ్యంగా రొయ్య సాగులో) చాలా భయం కలిగించే వైరస్ ఈహెచ్‌పీ. ఇది ఒక మైక్రోస్పోరిడియన్ పరాన్నజీవి. ఇది వైరస్ కాదు కానీ చాలా మంది రైతులు దీన్ని "ఇఊఖ వైరస్" అనే అంటారు. ఈహెచ్‌పీ వల్ల రొయ్యల హెపటోపాంక్రియాస్ ని దెబ్బతీస్తుంది. జీర్ణక్రియ తగ్గిపోతుంది, ఆహారం సరిగ్గా జీర్ణం కాదు, పెరుగుదల చాలా నెమ్మదిగా ఉంటుంది. రొయ్యలు చిన్నగానే ఉండిపోతాయి, 60–80 రోజాలకే 10–15 గ్రాములు కూడా రాకపోవచ్చు. మరణం ఎక్కువగా ఉండదు కానీ ఉత్పత్తి భారీగా పడిపోతుంది. 30 శాతం నుంచి 70 శాతం వరకు నష్టం వాటిల్లుతుంది. రొయ్యలు పెరగడం ఆగిపోవడం, పొట్ట ఖాళీగా ఉండటం, గట్ కనిపించకపోవడం, రొయ్యల సైజు ఒకేలా లేకపోవడం, మెత్తని షెల్, శరీరం లేత రంగు, వైట్ ఫీకల్స్ కొన్నిసార్లు కలిసి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈహెచ్‌పీ వ్యాధితో ఉన్న నాసీరకం సీడ్‌ను రైతులకు అంటగడుతున్న హేచరీ మోసాలపై ఏపీ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆక్వా రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈహెచ్‌పీ వ్యాధి ఉన్న సీడ్‌ను బాపట్లకు చెందిన హేచరీ అంటగట్టి మోసం చేసింది. దీనిపై ఇప్పటికే పిర్యాదు చేసినా అధికారులు ఆ హేచరీపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని రైతులు చెబుతున్నారు. ఈ హేచరీలో సీడ్ కొనుగోలు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇటువంటి హేచరీలను గుర్తించి క్రిమినల్ కేసులు నమోదుచేసి లైసెన్స్‌లు రద్దు చేయాలి.

# ఉభయ గోదావరి జిల్లాల్లో రెచ్చిపోతున్న రేషన్ మాఫియా



**ఏలూరు :** వైసీపీ ప్రభుత్వంలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై అనేక ఆరోపణలు వెల్లువెత్తాయి.. ఉభయ గోదావరి జిల్లాల నుంచి సేకరించిన రేషన్ బియ్యాన్ని ప్రోసెసింగ్ చేసి ఆపై కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు తరలిస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, సివిల్ సప్లై మినిస్టర్ నాదెండ్ల మనోహర్ కాకినాడ పోర్టులో తనిఖీలు చేపట్టి టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యాన్ని సీజ్ కూడా చేయించారు. చాలా చోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేయించారు. కానీ రేషన్ బియ్యం ఎక్కడో అక్కడ అధికారుల దాడుల్లో చిక్కుతూనే ఉంది. ఊళ్లు దాటి చేరాల్సిన చోటకి యధేచ్ఛగా తరలిపోతోంది. ఇటీవల కాలంలో ప్రజల నుంచి వచ్చిన సమాచారంతో పలు చోట్ల టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యం దొరికింది.రాజోలు మండలం తాటిపాక గ్రామంలో అశోక్ లేలాండ్ వ్యానులో మండపేటకు అక్రమంగా తరలిస్తున్న మూడు టన్నుల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రేషన్ డీలర్ సత్యనారాయణ వద్ద నుంచి ఈ వ్యాను బియ్యం లోడుతో బయలుదేరగా అడ్డుకుని పీడీఎస్ బియ్యంగా నిర్ధారించారు. పీడీఎస్ బియ్యం లోడుతో ఉన్న వ్యాన్ సీజ్ చేసిన పోలీసులు రేషన్ డీలర్ సత్యనారాయణ, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రభుత్వం రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఎటువంటి పటిష్ట చర్యలు తీసుకుంటున్నప్పటికీ పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా ఆగడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా విషయంలో ప్రముఖంగా రేషన్ డీలర్ల పాత్ర చాలా కీలకంగా ఉందని ఇటీవల జరిగిన ఘటనల్లో స్పష్టం అవుతోంది. రేషన్ డిపోలకు వచ్చిన సరకును ఈ పోస్ యంత్రాల ద్వారా కార్డుదారుని వేలి ముద్రలను తీసుకుని రేషన్ ఇవ్వాల్సి ఉండగా చాలా మంది రేషన్ బియ్యం తినక ఎంతో కొంతకు రేషన్ డీలరుకు విక్రయించేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఆ బియ్యాన్ని పెద్ద మొత్తంలో కూడబెట్టి ఇలా పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలించే ముఠాకు లాభానికి అమ్ముకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టడానికి కొంత మంది కార్డు దారులు పరోక్షంగా ప్రోత్సాహం అందిస్తుండగా ఇదే అదనుగా తక్కువ ధరకు కొనుగోలుచేసిన బియ్యాన్ని అధిక రేట్లకు అమ్ముకుంటున్న కొంత మంది రేషన్ డీలర్లు కూడా కారణంగా నిలుస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి..పీడీఎస్ బియ్యం పట్టుబడ్డ వారిపై 6ఏ కేసులు నమోదు చేస్తున్నారు అధికారులు. ఈ సెక్షన్లపై నమోదైన కేసుల్లో చాలా మంది చాలా సునాయాసంగా బయట పడగలగడం వల్ల బయటకు వచ్చి మళ్లీ ఇదే అక్రమ మార్గంలో వెళ్తున్నారు. అందుకే చాలా మంది పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాలో పట్టుబడ్డ వారిలో ఎక్కువగా పాత నేరస్తులే ఉండడం పరిపాటిగా మారింది. గతంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓ సందర్భంలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేసేవారిపై క్రిమినల్ కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. ఈతరహా చట్టాల అమలుతోనే ఎంతో కొంత పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా కట్టడి అయ్యే అవకాశాలున్నాయని, లేకపోతే అక్రమ మార్గంలో తరలిపోతున్న రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డకట్ట వేయలేమని పలువురు హితవు పలుకుతున్నారు..

## రూఫ్ టాప్ సోలార్ పనులు వేగవంతం

-మొదటిపేజీ తరువాయి

జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, నెడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ %ഥ% ఐటి) పి.అయూబ్ ఖాన్ తదితరులతో సమీక్షా సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో 7.48 లక్షల ఎస్సీ/ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు వచ్చే ఏడాది మార్చిలోగా ఫీజిబిలిటీ ఉన్న గృహాలపై రెండు కిలోవాట్ల చొప్పున మొత్తం 415 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్ టాప్ సోలార్ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. సోలార్ ప్యానల్స్ ను అమర్చిన వెంటనే ఎటువంటి జాప్యం లేకుండా నెట్ మీటర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో పీఎంకుసుమ్ పథకం కింద 610 మెగావాట్ల సామర్థ్యంతో 1.36 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్ పనులను పూర్తి చేయాలన్నారు. ఫీడర్ సోలరైజేషన్ పథకం కింద అనంతపురం సర్కిల్ పరిధిలోని 20 ప్రాంతాల్లో 498 ఎకరాల ప్రాంగణంలో 111 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్లాంట్ ల ఏర్పాటుకు సంబంధించి భూసేకరణను వేగవంతం చేయాలని అనంతపురం జిల్లా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పీఎం సూర్యఘర్ పథకం కింద అనంతపురం జిల్లాలో 35.7 మెగావాట్ల సామర్థ్యంతో 17,870 గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేయాలని, ఈ పనులను వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షల బీసీ గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను అమర్చనున్నట్లు తెలిపారు. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద వెహికల్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని కోరారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్తు పంపిణీ పునర్వ్యవస్థీకరణ పథకం (ఆర్.డి.ఎస్.ఎస్) కింద పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో క్లిన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ, పవన విద్యుత్, సోలార్ విద్యుత్ లాంటి పర్యావరణ హిత విద్యుత్ ను ప్రోత్సహిస్తూ ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నారని, ఇందుకనుగుణంగా నిర్దేశిత గడువులోగా కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలన్నారు.

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి :**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అనంతపురం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం ప్రారంభానికి ముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సమాజానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ %ഥ% మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, నెడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ – ఐటి) పి.అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జే.రమణాదేవి, ఎం, ఉమాపతి, ఏపీఎస్పీడీసీఎల్ జనరల్ మేనేజర్ వి.విజయన్, అనంతపురం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శేషాద్రి శేఖర్, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంతబాబు, ఏబీవీఎస్బి శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, నెడ్ క్యాప్ పిడి శివశంకర్, డెవలప్మెంట్ అధికారి కిషోర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడింది

-మొదటిపేజీ తరువాయి

రతన్ టాటా ఇన్నోవేటివ్ హబ్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహిద్దామని తెలిపారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు గంటల పాటు మీడియా సమావేశం పెట్టిన విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువచ్చారు నేతలు. నెలకోసారి వచ్చి విజ్ఞత కోల్పోయి మాట్లాడేవారి మాటలకు విలువ లేదని ఎద్దేవా చేశారు. ప్రజలే వారికి బుద్ధి చెబుతారని తెలిపారు జగన్ మాట్లాడే అర్థం పర్థం లేని మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## పాట్నాలో శ్రీవారి ఆలయం... గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన బీహార్ సర్కారు

-మొదటిపేజీ తరువాయి

రూపాయి టోకెన్ లీజు రెంట్‌పై 99 సంవత్సరాల పాటు ఈ భూమిని టీటీడీకి లీజుకు ఇవ్వనున్నారు. బీహార్ ప్రభుత్వ నిర్ణయం పట్ల బీఆర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయంపై అభినందనలు తెలిపిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీహార్ ప్రభుత్వ దూరదృష్టికి, సహకారానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఆలయ నిర్మాణానికి సంబంధించిన అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కోసం బీహార్ పర్యాటక శాఖ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌ను అధికారికంగా నియమించారని బీఆర్ నాయుడు వివరించారు. త్వరలోనే టీటీడీ ప్రతినిధులు సంప్రదింపులు జరిపి, నిర్మాణానికి సంబంధించిన తదుపరి చర్యలు చేపడతారని ఆయన స్పష్టం చేశారు.

# 2029 ఎన్నికల కోసం వ్యూహరచనలు

**కడప :** జగన్మోహన్ రెడ్డి రాజకీయ వ్యూహాలను రూపొందిస్తున్నారు. అది కూడా ఇక్కడ కాదు. పక్క రాష్ట్రంలో ఉండి 2029 ఎన్నికల్లో ఎలా గెలుపొందాలి అనే దానిపై వ్యూహరచన చేస్తున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటి నుంచి జగన్మోహన్ రెడ్డి ఎక్కువగా బెంగళూరులోనే గడుపుతున్నారు. వారంలో మూడు రోజులపాటు తాడేపల్లికి వస్తున్నారు. మధ్యలో విదేశీ పర్యటనలతో పాటు విపత్తులు సమయంలో మాత్రం తాడేపల్లి ముఖం చూడడం లేదు. కానీ ఇటీవల మాత్రం తాడేపల్లి వస్తున్న క్రమంలో పార్టీ శ్రేణులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. బెంగళూరు బయలుదేరే వెళ్లే ముందు ప్రెస్ మీట్ పెడుతున్నారు. అందులో వారాంతపు అంశాలపై ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేస్తూ మాట్లాడుతున్నారు. అయితే ప్రభుత్వ వైఫల్యాలు కంటే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై విమర్శలకి ఎక్కువగా పరిమితం అవుతున్నారు. లోకేష్ ను ప్రమోట్ చేస్తున్నారు అంటూ కొన్ని రకాల విమర్శలు అయితే చేస్తున్నారు. కానీ బెంగళూరులోనే ఎక్కువగా గడుపుతుండడం పై సొంత పార్టీ శ్రేణుల్లో కూడా విస్మయం వ్యక్తం అవుతుంది.పార్ట్ టైం నేతలు అంటూ చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ పై ఆరోపణలు చేసేవారు జగన్మోహన్ రెడ్డి. ఇప్పుడు ఆయన చేస్తోంది కూడా అదే. 2019 నుంచి 2024 మధ్య చంద్రబాబు తో పాటు పవన్ ఎక్కువగా హైదరాబాదు నుంచి వచ్చేవారు. దానిని గుర్తు చేస్తూ పార్ట్ టైం లీడర్స్ అంటూ వ్యాఖ్యానించేవారు జగన్మోహన్ రెడ్డి. కానీ ఇప్పుడు అదే జగన్మోహన్ రెడ్డి బెంగళూరులోని ఎలహంక ప్యాలెస్ విడిచి పెట్టడం లేదు. అయితే అక్కడ ఏం చేస్తున్నారన్నది ప్రశ్న. ఎక్కువగా కాంగ్రెస్ పార్టీ నేతలతో చర్చలు జరుపుతున్నట్లు ఆ మధ్యలో ప్రచారం సాగింది. ఎందుకంటే అక్కడ డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు కూడా. అందుకే అప్పట్లో అలా ప్రచారం సాగింది. అయితే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏమంత బాగాలేదు. అందుకే జగన్మోహన్ రెడ్డి డీకే శివకుమార్ ద్వారా చేసిన ప్రయత్నాలు ఏవి ఫలించలేదు. అందుకే ఇప్పుడు సొంత అజెండాతో ముందుకు వెళుతున్నట్లు సమాచారం.బెంగళూరు యలహంక ప్యాలెస్ కునేషనల్ మీడియా ప్రతినిధులు ఎక్కువగా రాకపోకలు సాగిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. దాదాపు పేరు మోసిన మీడియా ఛానల్ ప్రతినిధులు ఎక్కువగా వస్తున్నట్లు బెంగళూరు వర్గాల్లో ప్రచారం సాగుతోంది. 2019 నుంచి 2024 మధ్య ఎక్కువగా జగన్మోహన్ రెడ్డి నేషనల్ మీడియాతోనే టచ్ లో ఉండేవారు. ఓ పేరు మోసిన ఛానల్ అయితే ప్యాకేజీ ఇచ్చినట్లు కూడా వార్తలు వచ్చాయి. అందుకే 2024 ఎన్నికల వరకు ఎటువంటి సర్వే నేషనల్ మీడియా చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూల ఫలితాలు ఇచ్చేవి. కానీ ఎన్నికల ముంగిట వాటి పరిస్థితి మారింది. ఎందుకంటే ప్రజాభిప్రాయం చెప్పాలి. లేకుంటే క్రెడిబిలిటీ దెబ్బతింటుంది. అందుకే వాస్తవ ఫలితాలు అప్పట్లో ఇచ్చాయి నేషనల్ మీడియా సంస్థలు. అయితే ఇప్పుడు అదే నేషనల్ మీడియా సంస్థలు ఎలాహంక ప్యాలెస్ కు క్యూ కడుతుండడంతో.. తప్పకుండా అనుకూల ఫలితాలతో సర్వే లు వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ రెండేళ్ల కూటమి పాలనపై ఫలితాలు వెల్లడించినా.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పనితీరు మెరుగుపడిందని చెప్పినా అది యలహంక ప్యాలెస్ ఒప్పందాలేనని స్పష్టమవుతుంది.

# వైజాగ్ క్రికెట్ మ్యాచ్ లో సందడి చేసిన ప్రజాప్రతినిధులు




- మంత్రి, ఎమ్మెల్యేలతో కలిసి మ్యాచ్ క్రికెట్ మ్యాచ్ వీక్షించిన ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్
- స్టేడియంలో మ్యాచ్ ను ఆసక్తిగా తిలకించిన మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు కాగిత కృష?ప్రసాద్, వెనిగండ్ల రాము, వర్లకుమార్ రాజా

**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి విశాఖపట్నం డిసెంబర్ 6 :** ఐ.డి.ఎఫ్.సి ఫస్ట్ బ్యాంక్ సిరీస్ లో భాగంగా భారత్–దక్షిణాఫ్రికా మధ్య వైజాగ్ ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో శనివారం జరిగిన మ్యాచ్ ను ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్.ఆర్.ఐ సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు , పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష? ప్రసాద్, గుడివాడ నియోజకవర్గ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా లతో కలిసి ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ తిలకించారు. మ్యాచ్ నిర్వహణ కోసం ఏసీఏ చేసిన భద్రతా ఏర్పాట్లు, ప్రేక్షకుల కోసం కల్పించిన వసతుల పై మంత్రి కొండపల్లి, ఎమ్మెల్యేలు సంతృప్తి వ్యక్తం చేశారు. వీరంతా కలిసి భారత్–దక్షిణాఫ్రికా మ్యాచ్ ను ఆద్యంతం ఆసక్తిగా తిలకించారు.

# పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచేందుకు పనిచేయాలి








- ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దాం
- జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపు
- జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా 63 వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం
- హోంగార్డుల సాయుధ ప్లటూన్ల నుండీ గౌరవ వందనం స్వీకరించి హోంగార్డులకు శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం డిసెంబర్ 6:** పోలీస్ శాఖలో పోలీస్ ప్రతిష్టను పెంచేందుకు హోంగార్డుల కృషి చేయాలని నిత్యం ప్రజలకు మేరుగైన సేవలు అందించాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ హోంగార్డులకు సూచించారులి అనంతపురం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో శనివారం 63 వ హోంగార్డుల ఆవిరావే దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పి.జగదీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా సాయుధ హోంగార్డుల ప్లటూన్ల నుండీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంపై వెళ్లి ప్లటూన్లను పరిశీలించారు. ఈసందరరేగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.. తొలినాళ్లలో వలంటీర్ వ్యవస్థగా ఏర్పాటైన హోంగార్డు వ్యవస్థ ప్రస్తుతం పోలీసుశాఖలో కీలకంగా ఉంటోంది. హోంగార్డులు పోలీసుశాఖలో అంతరాగేం. పోలీసులతో సమానంగా అన్ని రకాల సేవలు అందిస్తుండటం అభినందనీయం. సాధారణ డ్యూటీల మొదలు క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పని చేస్తున్నారు. పోలీసులకు ఏమాత్రం తీసిపోని విధంగా శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణ, డ్రైవర్ ,కంప్యూటర్ ఆపరేటింగ్... ఇలా చాలా రకాల విధుల్లో హోంగార్డుల పాత్ర కీలకం. పోలీసుశాఖ మంచి పని తీరుకు మీ తోడ్పాటు ఉండటం అభినందనీయం. పనికి తగ్గట్టు రివార్డులు, ప్రశంసలు ఉంటున్నాయి. జిల్లాలో పోలీసులతో పాటు హోంగార్డుల సంక్షేమం కోసం పలు చర్యలు చేపట్టాం. మునుపెన్నడూ లేని విధంగా పోలీసులతో పాటు హోంగార్డుల పిల్లల చదువుల ప్రోత్సాహంలో భాగంగా మెరిట్ స్కాలర్ షిప్పులు అందజేశాము. పోలీసు యూనిఫాం ధరిస్తున్నందుకు మనమంతా గర్వపడాలి. పోలీసుశాఖ ప్రతిష్ట పెరిగేలా సమిష్టిగా క్రమశిక్షణతో పనిచేయాలి.

**- హోంగార్డుల గ్రీవేన్స్ స్వీకరణ :**

హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకుని ప్రత్యేకించి హోంగార్డులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా దరారే నిర్వహించి ఫిర్యాదులు స్వీకరించారు. ఐ.డి కార్డులు జారీ చేయాలని, వ్యక్తిగత సమస్యలతో పాటు వృత్తిపరమైన సమస్యలను జిల్లా ఎస్పీ గారి ముందు విన్నవించారు. ఈ సమస్యలన్నింటినీ సమగ్రంగా విని సాధ్యాసాధ్యాలను బట్టి త్వరితగతిన పరిష్కారం చూపుతామని ఎస్పీ భరోసా ఇచ్చారు. అనంతరం హోంగార్డులకు స్పోర్ట్స్ మీట్ లో భాగంగా నిర్వహించిన 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ , లెమన్ స్పూన్ , బ్యాండ్ పార్టీ మ్యూజిక్ ప్లే , మ్యుజికల్ ఛేయిర్ విజేతలకు జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా మెమొంటోలు ప్రదానం చేశారు

**500 మంది హోంగార్డులకు టీషర్టులు పంపిణీ**

వివిధ బందోబస్తులలో రోప్ పార్టీ, తదితర కీలక విధులు నిర్వర్తించే సమయంలో ఉపయోగపడే తెల్ల టీ షర్టులు 500 మంది హోంగార్డులకు జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా పంపిణీ చేశారుఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రాజేంద్రనాథ్ యాదవ్ , జగదీష్ , శేఖర్, ఆర్ ఐ పవన్ కుమార్, ఆర్ ఎస్ ఐ లు హోంగార్డ్ ఇన్చార్జ్ జాఫర్, బాబ్జాన్ , మగ్బూల్, రమేష్ నాయక్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, శివ, జిల్లాలోని హోంగార్డులు, ఏ.ఆర్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## విరాట్ కోహ్లీ రోహిత్ శర్మాలను సన్మానించిన సానా సతీష్ బాబు కేశినేని శివనాథ్

- ఏసీఏ తరుపున ఇండియా క్రికెట్ క్రీడాకారులకు జ్ఞాపికలు బహుకరణ
- రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కోచ్ గంబీర్ లకు జ్ఞాపికలు అందజేత
- జ్ఞాపికలు అందించిన ఏసీఏ




**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి విశాఖపట్నం డిసెంబర్ 6:** భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న ఇండియా సౌత్ ఆఫ్రికా జట్ల మధ్య మూడవ వన్డే మ్యాచ్ విశాఖపట్నంలో ఘనంగా ప్రారంభమైంది.ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం లో ఐ.డి.ఎఫ్.సి ఫస్ట్ బ్యాంక్ సిరీస్ లో భాగంగా దక్షిణాఫ్రికా తో మూడో వన్డే తలపడేందుకు విచ్చేసిన ఇండియా క్రికెట్ టీమ్ కు ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు స్వాగతం పలికారు. అనంతరం సీనియర్ ప్లేయర్స్ ఓపెనర్ బ్యాట్స్ మెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాట్స్ మెన్ విరాట్ కోహ్లీ, కోచ్ గౌతమ్ గంభీర్ లకు ఏసీఏ తరుపున జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సి.వో.వో గిరీష్ డోంగ్రీ, ఏసీఏ స్టేడియం చైర్మన్ ప్రశాంత్, ఏసీఏ వైస్ ప్రెసిడెంట్ బండారు నరసింహారావు, కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు, ఏసీఏ కౌన్సిలర్ విషు? దంతు, బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్లో భారత క్రికెటర్ల సంఘం (ఐసీఏ) ప్రతినిధి చాముండేశ్వరినాథ్ లతో పాటు ఏసీఏ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవితం ఆదర్శనీయం అనుసరణీయం




- సాంఘిక దురాచారమైన బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం...
- చదివే వయసులో పిల్లలను తప్పక చదివించాలి.
- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అంకుశం న్యూస్ అనంతపురము, డిసెంబర్ 06:** భారత రాజ్యాంగ నిర్మాత, అట్టడుగు బడుగు బలహీన వర్గాల భాగ్య విధాత, యావత్ దేశానికి దిక్సూచి.. భారతరత్న మన డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు, వారి జీవితం ఆదర్శనీయం, సూర్తిదాయకం అని.. ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శనివారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందరరేగా సాంఘిక సంక్షేమ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆ మహానీయునికి సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సంఘాల నాయకులు, సభ్యులతో కలిసి జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ గారి జీవితం అందరికీ అనుసరణీయం అని, నేడు వారి మహా పరినిర్వాణ దివస్ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అత్యున్నత భారత రాజ్యాంగం రచించి బడుగు బలహీన వర్గాలకు, అన్ని వర్గాల ప్రజలకు వారి హక్కుల పరిరక్షణకు, పాటించాల్సిన విధులు, ఆదేశ సూత్రాలు తదితరాలు అందులో పొందుపరచి అండగా మార్గదర్శకులయ్యారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలకు ఎంతో అండగా నిలిచారని తెలిపారు. ఎన్నో ఇబ్బందులు ఉన్నా కూడా తన పాఠశాల విద్య పూర్తి చేసి, ఇతర దేశాలైన యుకె, లండన్ లలో కూడా ఉన్నత విద్యాభ్యాసం చేసిన నిత్య కృషీవలుడు అని అన్నారు. మన జిల్లాలో ముఖ్యముగా ఎస్సీ ఎస్టీ, ఇతర కమ్యూనిటీలలో చిన్న వయసులోనే పిల్లలకు పెళ్లి చేస్తున్నారని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వారిని చదువుకునే వయసులో తప్పక చదివించాలని పేర్కొన్నారు.

- ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారిణి ఖుష్బూ కొఠారి, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సాంఘిక సంక్షేమ శాఖ ఎఎస్డబ్ల్యూఓలు ఎస్. రామునాయక్, శ్రీనివాసులు, రామ్మోహన్ అధికారులు సిబ్బంది.

## ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.ఎస్.భానుమతి ని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ జగదీష్



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం డిసెంబర్ 6:** అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి మరియు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి గౌరవనీయులైన జస్టిస్ బి.ఎస్.భానుమతి గారిని స్థానిక ఆర్.అండ్.బి అతిథి గృహంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసి మొక్క అందించి ఘన స్వాగతం పలికారు. జిల్లా ఎస్పీ గారితో పాటు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ , జిల్లా జడ్జి ఈ. భీమారావు కలిశారు.

## అందుల క్రికెట్ కెప్టెన్ దీపిక భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి




**అంకుశం న్యూస్ మడకశిర డిసెంబర్ 6:** మడకశిర పట్టణంలో సోమవారం అనగా 8-12-2025 తేదీ న ఇండియన్ అందుల క్రికెట్ కెప్టెన్ దీపిక గారికి ఘన స్వాగతం పలికి మడకశిర పట్టణంలో భారీ బహిరంగ ర్యాలీ మరియు సన్మాన సభను విజయవంతం చేయవలసిందిగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుగారు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కోరడం జరిగింది, అందులో భాగంగా మడకశిర మండలం మరియు పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల కళాశాల మరియు ప్రైవేటు పాఠశాల కళాశాల ప్రిన్సిపల్స్, ఎంఈఓ, మున్సిపల్, పోలీస్ శాఖ, మరియు మడకశిర పట్టణం క్రికెట్ అసోసియేషన్ మరియు వాలీబాల్ ఫుట్బాల్ అసోసియేషన్ వారిచే సమావేశం ఏర్పాటు చేసి మడకశిర ప్రాంతవాసి అయిన దీపిక గారిని ఘనంగా సన్మానించి భారీ బహిరంగ ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్ల గురించి చర్చించడం జరిగింది. ప్రపంచ స్థాయిలో మడకశిరకు పేరు తెచ్చిన దీపిక గారి బహిరంగ ర్యాలీ సన్మాన సభకు ముఖ్య అతిథులు జిల్లా కలెక్టర్ గారు జిల్లా ఎస్పీ గారు, ఆర్ డి టి సంస్థ వారు మరియు ఇతర ప్రముఖులు హాజరు కావడం జరుగుతుందన్నారు. కావున భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కన్వీనర్లు కౌన్సిలర్లు, స్పోర్ట్స్ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## కే విజయానంద్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ పి జగదీష్




**అంకుశం న్యూస్ అనంతపురము, డిసెంబర్ 06:** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకురెండు రోజుల అనంతపురము జిల్లా పర్యటన నిమిత్తం నేటి శనివారం జిల్లా కలెక్టరేట్ చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ కి పూల మొక్కను అందించి సాదర స్వాగతం పలికిన అనంతపురము జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, ఎస్పీ పి.జగదీష్,ఏపీఎస్పీడీసీఎల్ సీఎండి శివ శంకర్ లోతేటి, జెసి శివ్ నారాయణ్ శర్మ, ఎన్ఆర్ఈడీపీ ఎండి కమలాకర్, డి ఆర్ ఓ మలోల తదితరులు.

## డా.. బి ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులు



**అంకుశం న్యూస్ ధర్మవరం డిసెంబర్ 6:** ఈ సందర్భంగా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ - యస్ టి సెల్ - రాష్ట్ర సంయుక్త కార్యదర్శి–దేవరకొండ రమేష్ మాట్లాడుతు - భారత రాజ్యాంగ సృష్టి కర్త - న్యాయకొవిధుడు -ప్రజ్ఞశాలి - విద్యావంతుడు - భారతదేశ మొట్టమొదటి న్యాయశాక మంత్రి - భారతరత్న అవార్డు గ్రహీత అని, అటెండర్ నుంచి ఐఎయస్ అధికారి అయినా - వార్డ్ మెంబెర్ నుంచి అత్యున్నత రాష్ట్రపతి పదవులు ,బడుగు బలహీన వర్గాలు (యస్ సి - యస్ టి) ఉన్నత స్థాయిల్లో ఉన్నారంటే అంబేద్కర్ గారి చలువే అని కొనియాడారు. భారత రాజ్యాంగం అమలులోనికి వచ్చిన కొద్ది రోజుల్లోనే మధుమేహం–అనారోగ్యానికి గురై ఢిల్లీలో డిసెంబర్ 6 వ తారీఖున 1956 వ సంవత్సరంలో తుదిశ్వాస విడిచారని, అయన మరణం భారత దేశానికి తీరనిలోటు అని అన్నారు.కావున ప్రస్తుతం భారతదేశంలో ఉన్నటువంటి యువతీ యువకులు "డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ గారిని ఆదర్శంగా"తీసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ - యస్ టి సెల్ - రాష్ట్ర సంయుక్త కార్యదర్శి - దేవరకొండ రమేష్, వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ యస్ సి సెల్ - రాష్ట్ర కార్యదర్శి - యం. చౌడప్ప ,ధర్మవరం నియోజకవర్గ అధ్యక్షులు - గరుడంపల్లి నారాయణస్వామి, ధర్మవరం మండల అధ్యక్షులు - కునుతూరు గోపాల్, యస్ సి సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి - దాడితోట కృష?, సాకే వెంకటేష్, సుబ్రమణ్యం, నాగార్జున, నామాల రామాంజినేయులు గుజ్జల నాగరాజు, సాకే కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విరాట్ కోహ్లీ రోహిత్ శర్మాలను సన్మానించిన సానా సతీష్ బాబు కేశినేని శివనాథ్





- ఏసీఏ తరుపున ఇండియా క్రికెట్ క్రీడాకారులకు జ్ఞాపికలు బహుకరణ
- రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కోచ్ గంబీర్ లకు జ్ఞాపికలు అందజేత జ్ఞాపికలు అందించిన ఏసీఏ

**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి విశాఖపట్నం డిసెంబర్ 6:** భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న ఇండియా సౌత్ ఆఫ్రికా జట్ల మధ్య మూడవ వన్డే మ్యాచ్ విశాఖపట్నంలో ఘనంగా ప్రారంభమైంది. ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం లో ఐ.డి.ఎఫ్.సి ఫస్ట్ బ్యాంక్ సిరీస్ లో భాగంగా దక్షిణాఫ్రికా తో మూడో వన్డే తలపడేందుకు విచ్చేసిన ఇండియా క్రికెట్ టీమ్ కు ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు స్వాగతం పలికారు. అనంతరం సీనియర్ ప్లేయర్స్ ఓపెనర్ బ్యాట్స్ మెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాట్స్ మెన్ విరాట్ కోహ్లీ, కోచ్ గౌతమ్ గంభీర్ లకు ఏసీఏ తరుపున జ్ఞాపికలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సి.వో.వో గిరీష్ డోంగ్రీ, ఏసీఏ స్టేడియం చైర్మన్ ప్రశాంత్, ఏసీఏ వైస్ ప్రెసిడెంట్ బండారు నరసింహారావు, కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు, ఏసీఏ కౌన్సిలర్ విష? దంతు, బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్లో భారత క్రికెటర్ల సంఘం (ఐసీఏ) ప్రతినిధి చాముండేశ్వరినాథ్ లతో పాటు ఏసీఏ సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి.

- ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం.



**అంకుశం న్యూస్ పెనుగొండ డిసెంబర్ 6:** సోమందేపల్లి మండల కేంద్రంలోని షిరిడి నగర్ లో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం సోమందేపల్లి మండల సమితి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం జిల్లా సమితి నాయకులు శీలా నారాయణస్వామి మాట్లాడుతూ చేనేతకు ప్రసిద్ధిగాంచిన ధర్మవరం పట్టణంలో కొత్తపేట రామ్ నగర్ లో నీలూరి క ృష?మూర్తి అనే చేనేత కార్మికుడు ఇతనికి ముగ్గురు కూతుర్లు వారి వివాహాలు చేయడం కోసం మరియు చేనేత ముడి సరుకుల కోసం అప్పులు చేయడం జరిగింది. చేసిన అప్పులకు వడ్డీ కట్టలేక నేసిన చీరలకు గిట్టుబాటు లేక గత్యంతరం లేని పరిస్థితులలో క ృష?మూర్తి అనే కార్మికుడు ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. వారి కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని వారికి పది లక్షల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరి ఏ ఇతర చేనేత కార్మికులు బలవన్ మరణాలకు పాల్పడకుండా చేనేత మంత్రివర్యులు శ్రీమతి సవితమ్మ గారు ఆ కుటుంబాన్ని పరామర్శించి వారిని అన్ని రకాలుగా ఆదుకోవాలని మిగతా చేనేత కార్మికులకు భరోసా ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం సోమందేపల్లి మండల సమితి ఈ కూటమి ప్రభుత్వాన్ని కోరుచున్నది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం సోమందేపల్లి మండల సమితి నాయకులు బెస్త కిష్టప్ప, ఈడిగ నాగరాజు, దేవాంగం వెంకటేశులు, కురబ శ్రీనివాసులు, శంకర పురుషోత్తం మరియు కే కంచిరెడ్డి పాల్గొనడం జరిగింది.

# మనందరం అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకెళ్దాం- మాజీ ఎమ్మెల్యే సత్తి

- బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం
- రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్న వారికి ప్రజలే బుద్ధి చెప్తారు
- లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నిలవదు
- పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళు లర్పించిన డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, పార్టీ నేతలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 06:** భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కొనియాడారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఈరోజు అనపర్తి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మరియు పార్టీ నేతలు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా మంత్రి నారా లోకేష్ కనుసన్నల్లో నేడు రాష్ట్రంలో రెడ్ బుక్ అమలవుతోందని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు.వాక్ స్వాతంత్ర్యాన్ని హరిస్తూ కేసులు నమోదు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలన్నీ గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తప్పక బుద్ధి చెప్తారని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌బీ వైయస్ఆర్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ క ృషా?రెడ్డి, అనపర్తి గ్రామ సర్పంచ్ వారా కుమారి, మహిళా విభాగం అధ్యక్షురాలు ఇమ్మంది విజయ కుమారి, పంచాయతీ 15వ వార్డు సభ్యులు తేతలి రామక ృషా?రెడ్డి(యాసిడ్ రాము), ఎస్సీ సెల్ నాయకులు కొమ్మరి అబ్రహం, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు తిరగటి శివ, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు నందికోళ్ల రవి, ఎస్సీ సెల్ నాయకులు బత్తుల రవి, ఎంపీపీ కర్రి దాసు, ఎస్సీ సెల్ నాయకుల రవికుమార్, పంచాయతీ వార్డు సభ్యులు డేవిడ్ రాజ్, ఎంపీటీసీ సభ్యులు తుమ్మ సత్యనారాయణ రాజేశ్వరి, ఎంపీటీసీ సభ్యులు కొండేటి భీమేష్, ఎంపీటీసీ సభ్యులు బండారు శ్రీనివాస్, బీసీ సెల్ నాయకులు శంకర్ బాబి, బీసీ సెల్ నాయకులు కానూరి క ృష? , మండల నాయకులు సునీల్, రైతు విభాగం నాయకులు వీరయ్య కాపు, ఎస్సీ సెల్ నాయకులు సోమిరాజు, పార్టీ నాయకులు కర్రి గాంధీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఏడాది క్రిస్మస్ వేడుకలు క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ లో జరుపుకోవచ్చు- ఎమ్మెల్యే వేగుళ్ళ



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 06:** ఈ ఏడాది క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులంతా మండపేట క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్లో జరుపుకోవచ్చని, ఇందుకు అవసరమైన మౌళిక వసతులు, నిర్మాణం సర్వం సిద్ధం చేసినట్లు రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్,మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తెలిపారు. శనివారం హాల్ పరిసరాలను ఆయన పరిశీలించారు. కమ్యూనిటీ హాల్ పరిసర ప్రాంతాలన్నీ పరిశుభ్రం గా ఉంచాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట బెతిస్థ ప్రార్థన మందిరం దైవజనులు రెవ.డా.ఉదయ్ భాస్కర్, 7వ వార్డ్ కౌన్సిలర్ సవరపు సతీష్ , 8వ వార్డ్ టీడీపీ ఇంచార్జ్ పెందుర్తి ప్రదీప్ కుమార్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో ఉచిత మెగా వైద్య శిబిరం



**అంకుశం న్యూస్ అనంతపురం డిసెంబర్ 6:** బాబా సాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉచిత వైద్య శిబిరాన్ని గంగపుత్ర కమ్యూనిటీ హాల్ అనంతపురంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిమ్స్ సవేరా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు పాల్గొని అన్ని రకాల పరీక్షలు నిర్వహించి తగిన మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 150 మందికి పైగా పేదలు పాల్గొని వైద్య చికిత్సలు చేయించుకున్నారు. తదనంతరం ఉచిత భోజన కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కేవీ రమణ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని, మానవసేవే మాధవసేవ అని ఆరోగ్యం బాగుంటేనే మనిషి మనుగడ,దేశ సౌభాగ్యం కలుగుతుందని, భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా అతని ఆశయాలను నెరవేర్చే దిశలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని, నిరంతరం కూడా బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి కంకణ బద్ధులు అవుతామని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉచితంగా మందులు,భోజనం ఏర్పాట్లు చేసిన ఆలంబన స్వఛ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు మేక జనార్ధన గారికి సవేరా హాస్పిటల్ డాక్టర్లు,వారి సిబ్బంది, మేనేజర్లకు క ృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో బెస్త సేవా సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు గంగప్ప,వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్, ట్రెజరర్ నాగేంద్ర,జిల్లా నాయకులు శంకర్,పామిడి శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ,ప్రసాద్, నాగరాజు,వెంకీ,వెంకట, వెంగముని,తదితరులు పాల్గొన్నారు.

# నిమ్న వర్గాలకు అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు డాక్టర్ అంబేడ్కర్-చైర్ పర్సన్ రాణి



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 06:** నిమ్న వర్గాలకు రిజర్వేషన్లు అందించి వారి అభ్యున్నతికి క ృషి చేసిన మహనీయులు డాక్టర్ బి అర్ అంబేద్కర్ అని పుర పాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి పేర్కొన్నారు. భారతరత్న అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతినీ పురస్కరించుకొని పట్టణ పరిధిలోని 8, 9, 11 వా వార్డులు, కరాచీ జాతీయ నాయకుల సెంటర్లోని అంబేద్కర్ విగ్రహాలకు ఆహ్వాన కమిటీ కన్వీనర్ 8వ వార్డు కౌన్సిలర్ మందపల్లి రవి ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబు, వైయస్ఆర్సీపీ నాయకులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదరిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. నిమ్న వర్గాలకు రిజర్వేషన్లు అందించి వారి అభ్యున్నతికి క ృషి చేశారని అన్నారు. భారత రాజ్యాంగనిర్మాతగా భారత దేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరంగా ఆయన్ని అభివరి?ంచారు. ఆర్థిక రాజకీయ విద్యా రంగాల్లో సామాన్య ప్రజలు ముందుకు సాగాలని ఆయన ఆశయాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు మాజీ కౌన్సిలర్ కనికెళ్ల పల్లవి ప్రసాద్, 28వ వార్డు నాయకుడు మొండి మురళి, 29 వ వార్డు కౌన్సిలర్ పట్టణ వైసిపి అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్, పదో వార్డు మాజీ కౌన్సిలర్ కొల్లు వరలక్ష్మి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ కొడమంచిలి వేణు భాస్కర్, కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ ఆలీ ఖాన్ బాబా, తాతపూడి సురేష్ దార్ల, అబ్రహం, గునిపే అఖిల్, మందపల్లి లాజర్, చాపల సత్తయ్య, మందపల్లి సుధాకర్ రావు, గుమ్మడి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు షాపులకు అనుమతి లేదు...



**అంకుశం న్యూస్ ధర్మవరం డిసెంబర్ 6:** ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కరా?టక మద్యం కానీ నాటు సారా కానీ బెల్టు షాపులు కానీ అక్రమంగా విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమదయ్య గారు హెచ్చరించారు. శనివారం ధర్మవరం ఎక్సైజ్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో భాగంగా స్టేషన్ రికార్డ్స్ ను పరిశీలించారు. ఎక్సైజ్ ఏపీ సురక్ష యాప్ ద్వారా ప్రతి షాపులో స్కాన్ చేసి అమ్మకాలు జరిగే విధంగా చూడాలి. అదేవిధంగా తరచుగా బెల్ట్ షాపులు పై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలి అని సూచించారు. అదేవిధంగా బెల్ట్ షాప్ నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరిడెంట్ శ్రీరామ్ గారు మరియు ఎక్సైజ్ సీఐ చంద్రమణి మరియు ఎస్సై నాగరాజు, ఎస్సై చాంద్ బాషా మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాం




- మీ కష్టం వలనే పార్టీ అధికారంలో ఉంది..
- కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పరిటాల సునీత భరోసా
- క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ, కార్యకర్తల సమావేశం
- 17మందికి రూ.11లక్షల చెక్కులు పంపిణీ

**అంకుశం న్యూస్ అనంతపురం డిసెంబర్ 6:** రాప్తాడు నియోజకవర్గంలోపార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటామనినియోజకవర్గంలో కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా.. ఎప్పుడైనా నన్ను కలవచ్చని కార్యకర్తలకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె రాప్తాడు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు అలాగే ప్రభుత్వ పథకాలపై ప్రచారం వంటి వాటి మీద చర్చించారు. నాయకులు, కార్యకర్తలకు స్థానికంగా ఎదురవుతున్న ఇబ్బందుల గురించి చర్చించారు. కొందరు నాయకులు పలు అంశాలను ఎమ్మెల్యే సునీత ద ృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు, గతంలో జరిగిన పరిణామాలు వంటివి ఆమెకు వివరించారు. దీనిపై ఎమ్మెల్యే సునీత స్పందిస్తూ కార్యకర్తల కష్టంతోనే ఈ రోజు పార్టీ అధికారంలో ఉందని.. మీరే లేకుంటే పరిస్థితి వేరేలా ఉండేదన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ఏ ఒక్కర్ని విస్మరించబోమన్నారు. మీకు ఏ కష్టం వచ్చినా.. ప్రభుత్వ పరంగా ఏమైనా ఇబ్బందులు ఉన్నా తన ద ృష్టికి తీసుకుని రావాలన్నారు. పక్కన ఎవరితోనో మీ బాధలు చెప్పుకుంటే తీరవని.. సమస్య నా వరకు వస్తే దానికి పరిష్కారం చూపించవచ్చన్నారు. మీకు ఎల్లవేళలా నేను అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే సునీత భరోసా ఇచ్చారు...

**- 17మందికి రూ.11లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాలకు చెందిన 17మంది లబ్ధిదారులకు, 11లక్షల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు క ృతజ్ఞతలు తెలిపారు. కష్ట సమయంలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందని వారు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. ఇలాంటి వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేస్తున్నారన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించినట్టు చెప్పారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఎప్పుడూ ఖర్చుకు రాజీ పడదని.. వీలైనంత సాయం చేసి ఆదుకునే ప్రయత్నం చేస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత తెలిపారు..

# అప్పుల బాధ తో ఉరి వేసుకుని మృతి చెందిన చేనేత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన టీడీపీ నేత సందా రాఘవ



**అంకుశం న్యూస్ ధర్మవరం డిసెంబర్ 6:** ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు టిడిపి యువ నాయకులు ,చేనేత ప్రముఖులు సందా రాఘవ అప్పుల బాధతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న రామ్ నగర్ కు చెందిన చేనేత కార్మికుడు శీల క ృష?మూర్తి ఇంటి వద్దకు వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి , ఆత్మహత్య కు గల వివరాలు అడిగి తెలుసుకుని మ ృతుడి భార్య శీల నాగలక్ష్మి కి 10 వేల రూ ఆర్థిక సాయం అందించడంతో పాటు, ప్రభుత్వ పరంగా ఏదైనా ఆర్థిక సాయం రావాల్సి ఉంటే వచ్చే విధంగా పరిటాల శ్రీరామ్ గారి ద ృష్టికి తీసుకెళ్ళి అందే విధంగా చర్యలు తీసుకుని, మీకు అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సందా రవి ,జింకా పురుషోత్తం, కేశగాళ్ల శ్రీనివాసులు, కొత్తపేట ఆది , నర్సి, హరి ,సాయి తిరు , సూరి తదితరులు పాల్గొన్నారు. చేనేత కార్మికుడి మ ృతి కి విచారిస్తూ నివాళులు అర్పించారు.